# Programme on **Right to Information Act**

## Organized by
## National Service Scheme

## **23rd July, 2014**



Speech by Sri. P. Vijaya Babu, Right to Information Act Commissioner, AP



Dr. V. Narayana Rao, Vice – Principal addressing the gathering




Speech by Sri V. Seshagiri Rao, NSS Programme Officer,



Staff & Students at the Programme

# Paper Clippings

గురువారం, 24 జూలై 2014 ఆంధ్రప్రభ

## సమాచారహక్కు చట్టం ఒక వజ్రాయుధం



మాట్లాడుతున్న రాష్ట్ర స.హ.చట్టం కమిషనర్ విజయబాబు



సదస్సు పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు

**వన్‌టౌన్, జూలై 23, (కెఎన్ఎన్) :** ప్రభుత్వపాలనలో పారదర్శకత, జవాబుదారీతనంను పెంపొందించే క్రమంలో సమాచారహక్కు చట్టం ఒక వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.విజయబాబు అన్నారు. వన్‌టౌన్‌లోని కాకరపర్తి భావనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'సమాచార హక్కు చట్టం-2005' అంశంపై అవగాహన సదస్సు బుధవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్య ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరువ చేసినప్పుడే దానికి సార్థకత లభిస్తుందని మహాత్మాగాంధీ భావించారన్నారు. అటువంటి మహాత్మాగాంధీ ఆశయ సాధనకు సమాచారహక్కు చట్టం సాధనంగా ఉపకరిస్తుందన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో సమాచారహక్కు చట్టం అనేక అద్భుతాలను సృష్టించిందన్నారు. ప్రభుత్వపాలనలో కానీ దాని నుంచి సాయం పొందుతున్న ఇతర సంస్థల పరిపాలన, నిధుల దుర్వినియం తదితర అన్ని అంశాలపై సమాచారాన్ని అందుకునేందుకు సమాచార హక్కు చట్టం అండగా నిలుస్తుందన్నారు. భారతదేశంలో అతిపెద్ద కుంభకోణాలుగా పేర్కొనే టుజీ స్కామ్, బొగ్గు కుంభకోణం తదితర అంశాలను బయటకు తీయడంలో సమాచార హక్కు చట్టం కీలకభూమికను పోషించిందని వివరించారు. అంతేకాకుండా విద్యార్థులు మానవీయ విలువలను పెంపొందించుకోవాలన్నారు. న్యాయవాది కోగంటి రామారావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై మరింత అవగాహన పెరగాల్సి వుందన్నారు. ఈ చట్టంపై అవగాహన చేసుకోవడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నిజమైన లబ్ధిదారులకు చేరుతాయన్నారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు ఉప్పల సాంబశివరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సమాచారహక్కు చట్టం అనేక మార్పులను తీసుకొచ్చిందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. చట్టం వలనే నేడు ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెరిగిందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.కృష్ణమూర్తి మాట్లాడుతూ సమా చార హక్కు చట్టం 2005లో పార్లమెంట్ ఆమోదంతో చట్టంగా మారిందన్నారు. దీనిని సద్వినియోగం చేసు కొని పాలనావ్యవస్థను సంస్కరించే ప్రయత్నం జరుగు తుందన్నారు. ఈ సభకు తెలుగు విభాగాధిపతి డాక్టర్ జేవి.చలపతిరావు స్వాగతం పలుకగా ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రొగ్రామ్ ఆఫీసర్ వి.శేషగిరిరావు నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి గురువారం 24, జూలై 2014



అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.విజయబాబు, పాల్గొన్న విద్యార్థులు

## వజ్రాయుధంగా స.హ.చట్టం

**చిట్టినగర్ :** ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీ తనం పెంపొందించే క్రమంలో సమాచార హక్కు చట్టం వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని రాష్ట్ర సమాచారహక్కు చట్టం కమిషనర్ పి.విజయబాబు అన్నారు. కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కళాశాల సెమినార్ హాలులో సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహనా సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర్య ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరువ చేసినప్పుడే దానికి సార్థకత లబిస్తుందని మహాత్మాగాంధీ భావించారన్నారు. అటువంటి ఆయన ఆశయ సాధనకు సమాచార హక్కు చట్టం సాధనంగా ఉపకరిస్తుందన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో సమాచారహక్కు చట్టం అనేక అద్భుతాలు సృష్టించిందన్నారు. ప్రజలు ఈ చట్టం సాయంతో ఆయా సంస్థలను తనిఖీ చేసేందుకు అవకావం కల్పిస్తుందన్నారు. న్యాయవాది కొంగటి రామారావు మాట్లాడుతూ పమాచార హక్కు చట్టంపై మరింత అవగాహనా పెరగాల్సి ఉందన్నారు. కళాశాల అధ్యక్షులు ఉప్పల సాంబశివరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం అనేక మార్పులను తీసుకొచ్చిందన్నారు. ప్రిన్సిపాల్ పి.కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎవరో వస్తారని ఎదురు చూడకుండా సమాజంలో చోటు చేసుకున్న అవినీతి ఇతర రుగ్మతలను పారదొలేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి.నారాయణరావు, తెలుగు విభాగాధిపతి డాక్టర్ జె.వి.చలపతరావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ - ఆఫీసర్ వి.శేషగిరి రావు పాల్గొన్నారు.